# బైబిల్లో సంఖ్యలు

ప్రాచీన ప్రపంచంలోని బైబిలు గ్రంథకర్తల దృష్టిలోనూ కొన్ని సంఖ్యలకు విశేషమైన అర్థాలున్నాయి. ఈ క్రింది పట్టిక కొన్ని ముఖ్యమైన సంఖ్యలను సాదృశ్యాలుగా కాక వాస్తవ సంఖ్యల నుదాహరిస్తుంది. కొన్నిసార్లు ఈ సంఖ్యలను సాదృశ్యాలుగా కాక వాస్తవ సంఖ్యలుగా వాడడం గమనార్హం.

1. ఏకదేవత్వానికి, అద్వితీయతకు, ఐక్యతకు గుర్తు

   మన దేవుడైయ యెహోవా అద్వితీయుడగు యెహోవా (ద్వితీ 6:4)

   ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే (ఎఫెసీ 4:5).

3. సంపూర్ణతకు గుర్తు ప్రాచీన మతాల్లో మూడు దైవిక సంఖ్య

   ముగ్గురు మనుష్యులు అతని యెదుట నిలువబడి యుండిరి (ఆది 1:8-2).

   సంవత్సరమునకు మూడు మారులు నాకు పండుగ ఆచరింపవలెను.

   పులియని రొట్టెలు పండుగ, కోతపండుగ-ఫలనుగ్రహపు పండుగ.(నిర్గమ 23:14-19).

   యోనా మూడు దినములు ఆ మత్స్యము యొక్క కడుపులో నుండెను(యోనా 1:17)

   మూడు దినములైన తరువాత లేచుట అగత్యమని (మార్కు 8:31).

   లేఖనముల ప్రకారము మూడవ దినమున లేవబడెను (1కొరింథీ 15:14).

4 లోకసృష్టికి సంపూర్ణతకు గుర్తు: నలుదిక్కుల నుంచి వీచేగాలి, నాలుగు దిశలు, నాలుగు ఋతువులు - అనేక సంస్కృతుల్లో ఇవి పరిపాటి.

   ఒకనది బయలుదేరి అక్కడ నుంచి చీలిపోయి నాలు శాఖలాయెను (ఆది 2:10).

   దానిలో నుండి నాలుగు జీవుల రూపములుగల యొకటి కనబడెను (యెహెజ్కేలు 1:5). (ఆది 4:1-8 కూడ చూడండి).

   మొదటి దానిని విప్పినప్పుడు నేనుచూడగా ఆనాలుగు జీవులలో ఒకటి(ప్రకటన 6:1)

.7. సంపూర్ణతకు, పరిపూర్ణతకు గుర్తు. అనేక ప్రాచీన సంస్కృతుల్లో 'మూడు' లాగా యిది కూడ ఒక పవిత్ర సంఖ్య

   యేడవదినములోగా సంపూర్తి చేసి ... యేడవ దినమున విశ్రమించెను ..
   ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధ పరచెను (ఆది 2:2,3).

ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము (నిర్గమ 20:10)

ఏడవ సంవత్సరమున దానిని బీడు విడువవలెను (నిర్గమ 23:11).

ఆరక్తములోకొంచెము ఏడుమారులుయెహోవాసన్నిదిని ప్రోక్షింపవలెను(లేవీయ 4:6)

పవిత్రత పొందగోరువాని మీద ఏడుమారులు ప్రోక్షించి (లేవీయ 14:7)

ఏడు విశ్రాంతి సంవత్సరములను, అనగా ఏడేసి యేండ్లుగల సంవత్సరములను లెక్కింపవలెను (లేవీయ 25:8)

ఆ రక్తములో కొంచెము ఏడుమారులు ప్రోక్షింపవలెను (సంఖ్య 19:4)

అవి పీటకు ఏడేసి కలిగియుండెను (1 రాజులు 7:17).

ఎక్కుటకు ఏడు మెట్లును .. ఉండెను (యెహెజ్కేలు 40:26)

ఏడు మారుల మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారుల మట్టుకని ...(మత్తయి 18:22).

ఏడు సువర్ణ దీపస్తంభములు, ఏడు నక్షత్రములు, ఏడు సంఘములు,
ఏడు ముద్రలు, ఏడు బూరలు, ఏడు పాత్రలు (ప్రకటన 6 11; 15:16).

10 మూడు, ఏడు అంకెల మొత్తం పది. పది కూడ సంపూర్ణతకు పరిపూర్ణతకు గుర్తు

'పలుకగా', 'పలికెను' అనే పదాలు హెబ్రీ భాషలోని మూలప్రతిలో సృష్టి వర్ణనలో 'పది' సార్లు వున్నాయి(ఆది 1:1-31)

పది ఆజ్ఞలు (నిర్గమ 20:1-17; ద్వితీ 5:1-22).

12 సంపూర్ణతకు పరిపూర్ణతకు గుర్తు యాకోబు  కుమారులు పండ్రెండుగురు;

ఇశ్రాయేలు గోత్రాలు పండ్రెండు (ఆది 35:23-26; 49:1-28).

యెహెజ్కేలుకు దర్శనంలో కన్పించిన యెరూషలేం గుమ్మములు పండ్రెండు (యెహెజ్కేలు 48:30). ప్రకటన 21:11-21 కూడ చూడండి.

యేసు అపొస్తలులు పండ్రెండుగురు(మత్తయి 10:14; మార్కు3:13-19; లూకా 6:12-16). అ.కా. 1:12-26 కూడ చూడండి.

40 సుదీర్ఘకాలమైనప్పటికి పరిమిత కాలానికి గుర్తు.

జలప్రళయమప్పుడు వర్షం కురిసిన కాలం నలభై దినాలు (ఆది 7:4, 17,18).

సీనాయి పర్వతం మీద మోషే గడిపిన కాలం నలభై దినాలు (నిర్గమ 24:17,18).

ఇశ్రాయేలీయులు అరణ్యంలో సంచరించిన కాలం నలభై సంవత్సరములు
(సంఖ్య 14:33,34; ద్వితీ 2:7; 29:4-6).
అరణ్యంలో యేసు శోధించబడిన కాలం నలభై దినాలు
(మత్తయి 4:2; మార్కు 1:12,13; లూకా 4:2).
దావీదు, మరికొందరు కృపపొందిన రాజులు పరిపాలించిన కాలం
(2 సమూ 5:4; 1 రాజులు 11:41,42; 2 దిన 24:1).